క్లుప్తంగా

101 మందికి సీఎంఆర్ఎఫ్ మంజూరు



లబ్ధిదారులకు చెక్కులు ఇస్తున్న నాయకులు

రఘునాథపాలెం: మండలంలోని వివిధ గ్రామాల్లో అనారోగ్యంతో బాధపడుతున్న 101మందికి రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సిఫారసుతో సీఎంఆర్ రిలీఫ్ ఫండ్ చెక్కులు మంజూరయ్యాయి. సుమారు రూ.50లక్షల విలువైన చెక్కులు అందగా, శుక్రవారం వేపకుంట్ల, చింతగుర్తి, చెరువు కొమ్ముతండాల్లో 21 మందికి అందజేశారు. నాయకులు దురిశాల చిన్న వెంకటేశ్వర్లు, వాంకుడోత్ దీప్లానాయక్, యరగర్ల హన్మంతరావు, రామునాయక్, చల్ల గుండ్ల శ్రీనివాసరావు, రేమల రమేష్, ప్రేమ్‌కుమార్, బండి నాగేశ్వరావు, తమ్మినేని నాగేశ్వరరావు, రెంటాల ధానయ్య, ధర్మ, బాషా పాల్గొన్నారు.

రక్తదానం శిబిరం



రక్తదానం చేస్తున్న దృశ్యం

కామేపల్లి: తిరుమలరావు స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు చల్లా తిరుమలరావు పుట్టినరోజు సందర్భంగా ముచ్చర్లలో తలసేమియా బాధిత చిన్నారుల కోసం శుక్రవారం రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ గ్రామాలకు చెందిన 30 మంది యువకులు రక్తదానం చేయగా.. సేకరించిన రక్తాన్ని ఖమ్మం ప్రభుత్వ ఆస్పత్రి బ్లడ్ బ్యాంక్‌కు తరలించారు. అనంతరం కేక్ కట్ చేసి, రక్తదాతలను సత్కరించారు. ఈ కార్యక్రమంలో వైద్యురాలు సౌజన్య, ఏఎన్ఎం అరుణ, మీనా, మాజీ సర్పంచ్ చల్లా మోహన్‌రావు, సాయికుమార్, సోమనబోయిన శ్రీనివాస్, వేముల వెంకటనారాయణ, దేవండ్ల రామకృష్ణ, జి.సూర్యనారాయణ పాల్గొన్నారు.

ఆర్ఎంఓగా రాంబాబు నియామకం

ఖమ్మంవైద్యవిభాగం: ఇన్‌చార్జ్ సివిల్ సర్జన్ ఆర్ఎంఓగా డాక్టర్ బి.రాంబాబు నియమితులయ్యారు. ప్రస్తుతం ఆయన డిప్యూటీ సివిల్ సర్జన్ ఆర్ఎంఓగా కొనసాగుతున్నారు. కాగా, సివిల్ సర్జన్ ఆర్ఎంఓగా పనిచేసిన కళావతిబాయికి డీఎంహెచ్ఓగా పదోన్నతి పొందడంతో ఆస్పత్రి సూపరింటెండెంట్ ఎల్.కిరణ్‌కుమార్ శుక్రవారం రాంబాబును నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

బీజేపీకి పెరుగుతున్న ఆదరణ

ఖమ్మంఅర్బన్: నగరంలో బీజేపీకి ఆదరణ పెరుగుతుందని, అందుకు సభ్యత్వాలే నిదర్శనమని పార్టీ ఖమ్మం అర్బన్, టౌన్ అధ్యక్షుడు కుమలి శ్రీనివాసరావు పేర్కొన్నారు. శుక్రవారం రోటరీనగర్‌లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఖమ్మం అర్బన్, టౌన్ నుంచి ఇప్పటి వరకు 4000 వేల సభ్యత్వాలు పూర్తి చేసి కార్పొరేషన్‌లోనే టాప్‌గా నిలిచిందన్నారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ అల్లిక అంజయ్య, రాష్ట్ర నాయకురాలు దొడ్డ అరుణ, మంద సరస్వతి, మోహన్‌నాయక్, కంపసాటి అంజన్న, నీలిమ, పల్లపు వెంకన్న, హుస్సేన్, సీతారాములు, వీరయ్య, రాము తదితరులు పాల్గొన్నారు.

నగరంలో సినిమాలు

తిరుమల	కంగువ(3డీ)
వినోద	లక్కీ భాస్కర్
సాయిరాం	మట్కా,అప్పుడో ఇప్పుడో ఎప్పుడో
ఆదిత్య	రాధేకృష్ణ
శ్రీనివాస	అమరన్
సినీ గెలాక్సీ	క(2024)

- ఖమ్మంగాంధీచౌక్

ఖమ్మం రైతుబజార్, సమీకృత మార్కెట్

కూరగాయలు కేజీ ధర (రూ.ల్లో)		ఆకుకూరల కట్టలు (రూ.ల్లో)	
టమాట	38	బచ్చలికూర	3
వంకాయ	40		20
బెండకాయ	20	పాలకూర	3
పచ్చిమిర్చి	38		20
కాకర	28	చుక్కకూర	3
బోడ కాకర	100		20
బీర	48	తోటకూర	3
దొండ	30		20
పొట్లకాయ	40	గోంగూర	5
చిక్కుడు	58		20
గోరుచిక్కుడు	40	మెంతికూర	2
క్యాబేజీ	38		20
క్యాలీఫ్లవర్	35	కొత్తిమీర	1
ఆలుగడ్డ	40		40
చామగడ్డ	44	పుదీన	1
క్యారెట్	78		25
క్యాప్సికం	68	-ఖమ్మం వ్యవసాయం	

ఆలయాల్లో కార్తీక శోభ

కార్తీక పౌర్ణమిని పురస్కరించుకుని శుక్రవారం దేవాలయాల్లో శోభ సంతరించుకుంది. ఈ సందర్భంగా భక్తులు తెల్లవారుజామునే దేవాలయాలకు చేరుకుని దీపారాధన చేసి శివ లింగాలకు అభిషేకాలు, ప్రత్యేక పూజలు చేశారు. సాయంత్రం వేళ దీపకాంతులతో ఆలయాలు శోభాయమానంగా మారాయి. భక్తులకు ఇబ్బందులు కలుగకుండా ఆలయ కమిటీల ఆధ్వర్యాన ఏర్పాట్లు చేసి అన్నప్రసాదాలు అందజేశారు. – సాక్షి నెట్‌వర్క్



కూసుమంచి శివాలయంలో పూజలో పాల్గొన్న భక్తులు



ఖమ్మంలోని గుంటుమల్లేశ్వర ఆలయంలో దీపాలు వెలిగిస్తున్న భక్తులు



ఖమ్మంగాంధీచౌక్: సుగ్గలవారి తోట శివాలయంలో దీపాలు వెలిగిస్తున్న మహిళలు



ఖమ్మంగాంధీచౌక్: దీపాలు, పూలతో అలంకరణ



ఖమ్మంఅర్బన్: మధురానగర్ సాయిమందిరంలో దీపాలు వెలిగిస్తున్న భక్తులు



రఘునాథపాలెం: చిమ్మపుడి దేవాలయంలో సామూహిక వ్రత పూజలు చేస్తున్న భక్తులు



ఖమ్మంలో స్వామి వారి దర్శనానికి వస్తున్న భక్తులు



నేలకొండపల్లి: శ్రీకోనేరు ఆంజనేయస్వామి దేవాలయంలో దీపోత్సవం నిర్వహిస్తున్న భక్తులు



ఖమ్మంలోని రాజరాజేశ్వరి దేవాలయంలో దీపాలు వెలిగిస్తున్న భక్తులు



ఖమ్మంగాంధీచౌక్: కాల్వొడ్డు ఆంజనేయ స్వామి దేవాలయంలో వ్రతాలు ఆచరిస్తున్న భక్తులు



కూసుమంచి: ఆకాశదీపం వద్ద భక్తుల పూజలు



తిరుమలాయపాలెం: భక్తులకు అన్నప్రసాదాలు అందిస్తున్న కమిటీ సభ్యులు

దివ్యాంగుడికి స్కూటర్ అందజేత



దివ్యాంగుడికి స్కూటర్ అందిస్తున్న కార్పొరేటర్ రాపర్తి శరత్, పక్కన మేయర్ తదితరులు



కేక్ కట్ చేస్తున్న నాయకుడు పత్తి శ్రీను, తదితరులు

ఖమ్మంవన్‌టౌన్/ఖమ్మం మయూరిసెంటర్/ఖమ్మం అర్బన్: రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తన పుట్టినరోజు సందర్భంగా సేవా కార్యక్రమాలు చేపట్టాలని సూచించగా, 50వ డివిజన్ కార్పొరేటర్ రాపర్తి శరత్ అదేబాటలో పయనించారు. డివిజన్‌కు చెందిన దివ్యాంగుడు దాదే నాగేశ్వరరావుకు మూడు చక్రాల స్కూటర్‌ను శుక్రవారం అందజేశారు. అలాగే, కాంగ్రెస్ నాయకుడు పత్తి శ్రీనివాస్ ఆధ్వర్యాన కేక్ కట్ చేసి కార్యకర్తలకు పంపిణీ చేశారు. ఇక అయ్యప్పస్వామి ఆలయంలో మణికంఠ అన్నదాన సేవా సమితి ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. మేయర్ పి.నీరజ ఆధ్వర్యాన సెయింట్ మేరీస్ పాఠశాల విద్యార్థులకు నోట్‌బుక్స్, పండ్లు పంపిణీ చేశారు. డీసీసీ అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, కార్పొరేటర్లు కమర్తపు మురళి, మందడపు లక్ష్మీమనోహర్, నాయకులు పైడిపల్లి సత్యనారాయణ, పుచ్చకాయల వీరభద్రం, కమతం రామకృష్ణ, వాంకుడోత్ దీప్లానాయక్, అర్వికట్ల ప్రేమ్‌కుమార్, బండి నాగేశ్వరరావు, సుధీర్, రాము, భీమానాయక్, నర్సిరెడ్డి, వీరన్న పాల్గొన్నారు. కాగా, మంత్రి తుమ్మలను కమ్మ మహాజన సంఘం అధ్యక్ష, కార్యదర్శులు ఎర్నేని రామారావు, గొడవర్తి నాగేశ్వరరావు, రావూరి సైదుబాబు హైదరాబాద్‌లో కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అలాగే, అన్నం ఫౌండేషన్ ఆశ్రమంలో కాంగ్రెస్ నాయకుడు పగడాల కిషోర్ నాయుడు ఆధ్వర్యాన పండ్లు, రొట్టెలు పంపిణీ చేయగా మహ్మద్ ఆసిఫ్, శెట్టి రంగారావు, బాణాల లక్ష్మణ్, సముద్రాల శ్రీనివాసరావు తదితరులు ,పాల్గొన్నారు. కాగా, రఘునాథపాలెం మండలం రాంక్యాతండాలో దివ్యాంగురాలు బానోత్ వినోదకు కాంగ్రెస్ నాయకుడు మహమ్మద్ ఆసిఫ్ ఆధ్వర్యాన కుట్టు మిషన్ అందజేశారు. ఇక 9, 14వ డివిజన్లలో షేక్ రషీద్ ఆధ్వర్యాన మంత్రి జన్మదిన వేడుకలు నిర్వహించారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

కామేపల్లి/రఘునాథపాలెం/ఖమ్మంరూరల్/ఖమ్మంఅర్బన్/ఖమ్మంవ్యవసాయం/కూసుమంచి : విద్యుత్ సబ్ స్టేషన్‌లో మరమ్మతుల కారణంగా నేడు(శనివారం) విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని విద్యుత్ శాఖాధికారులు తెలిపారు. ఈనేపథ్యాన కామేపల్లి మండలం ముచ్చర్ల సబ్‌స్టేషన్ పరిధి, మద్దులపల్లి ఫీడర్ పరిధిలో ఉదయం 8 గంటల నుంచి 10.30 గంటల వరకు, రఘునాథపాలెం మండలంలోని పంగిడి విద్యుత్‌సబ్‌స్టేషన్ పరిధిలో ఉదయం 9 గంటల నుంచి 11 గంటల వరకు, ఖమ్మం రూరల్ మండలంలోని ఏదులాపురం వరంగల్‌క్రాస్‌రోడ్ సబ్‌స్టేషన్ పరిధిలో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందన్నారు. అలాగే నగరంలోని శ్రీనగర్ కాలనీ విద్యుత్ లైన్ ఫీడర్ పరిధిలో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, గాంధీచౌక్ 33/11 కేవీ పరిధిలో ఉదయం 9 నుంచి 11 గంటల వరకు, కూసుమంచిలోని విద్యుత్ 33 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధి, పాలేరు విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో ఉదయం 9 గంటల నుంచి 11 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని, వినియోగదారులు సహకరించాలని అధికారులు కోరారు.

రేపు ఫ్రీ మారథాన్



సమావేశంలో మాట్లాడుతున్న డాక్టర్ ప్రదీప్‌కుమార్

ఖమ్మంవైద్యవిభాగం: ప్రపంచ ప్రీ మెచ్యూర్ డే సందర్భంగా ఈనెల 17న ఆదివారం అంకుర ఆస్పత్రి, ఇండియన్ అకాడమీ–పీడియాట్రీషియన్(ఐఏపీ) సంయుక్త ఆధ్వర్యంలో 5కే వాక్ (ప్రీ మారథాన్) నిర్వహిస్తున్నట్లు ఐఏపీ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కూరపాటి ప్రదీప్ తెలిపారు. అంకుర ఆస్పత్రిలో శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నెలలు నిండకముందే జన్మించే శిశువుల విషయమై అవగాహన కల్పించేందుకు నిర్వహిస్తున్న ఈ మారథాన్ ఆదివారం లకారం పార్కు నుంచి అంకుర ఆస్పత్రి వరకు కొనసాగుతుందని తెలిపారు. నెలలు నిండకుండానే పుట్టిన పిల్లల్లో ఎదురయ్యే ఇబ్బందులు, అందుకు కారణాలు, వీటిని అధిగమించడంపై తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తామని చెప్పారు. ఈ సమావేశంలో వైద్యులు జాకీర్, సింధు, అపర్ణ, జోత్స్న, కల్పన, సాయిప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

చలో హైదరాబాద్‌ను జయప్రదం చేయండి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి

ఖమ్మం మామిళ్లగూడెం: డిసెంబర్ 1న చలో హైదరాబాద్‌ను జయప్రదం చేయాలని చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి కోరారు. శుక్రవారం ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి, మాల ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనం ఖమ్మంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో జరుపుకున్నారు. ఈ సందర్భంగా పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. కాగా, సమ్మేళనంలో వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు జి.చెన్నయ్య ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ.. మాలల ఆత్మగౌరవం , హక్కుల కోసం పోరాడాలని పిలుపునిచ్చారు. తొలుత బీఆర్ అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.కార్యక్రమంలో పల్లా రాజశేఖర్, గుంతేటి వీరభద్రం, మేకల రవీందర్, డాక్టర్ గోపీనాథ్, భాస్కర్, రాజేష్, బాలరాజు, తలమల్ల హుస్సేన్, ఉద్యోగ సంఘ నాయకులు జంగం లక్ష్మణరావు, ఎం.ప్రసాద్, స్వర్ణకుమారి, విజయలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

అమరుల ఆశయ సాధనకు కృషి



బచ్చోడులో మాట్లాడుతున్న హన్మంతరావు

తిరుమలాయపాలెం: నమ్మిన సిద్ధాంతం కోసం చివరి వరకు పేద ప్రజలకు భూమి కోసం, భుక్తి కోసం పోరాటాలు సాగించి అమరులైన వారి ఆశయాల సాధనకు కృషి చేయాలని ఏఐకేఎంఎస్ జిల్లా కార్యదర్శి తిమ్మిడి హన్మంతరావు అన్నారు. శుక్రవారం మండలంలోని బచ్చోడులో జరిగిన అమరవీరుల సంస్మరణ వారోత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడితే 6 నెలలు గడవక ముందే బచ్చోడు గ్రామాన్ని మండల కేంద్రంగా ఏర్పాటు చేస్తానని ప్రకటించిన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అమలు చేయలేదన్నారు. దోపిడీ పీడనకు వ్యతిరేకంగా పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు దారమల్ల వెంకన్న, గొర్రెపాటి వీరయ్య, వెంకయ్య, రఘుబాబు, లచ్చయ్య, మల్లయ్య, గొర్రెపాటి నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆదివాసీ, గిరిజన ప్రాంతాల అభివృద్ధే లక్ష్యం



కామేపల్లి: బిర్సా ముండా చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే కనకయ్య,అధికారులు



నివాళులర్పిస్తున్న దొడ్డా అరుణ

కామేపల్లి: ఆదివాసీ, గిరిజన ప్రాంతాల అభివృద్ధే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందని ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్య పేర్కొన్నారు. మండలంలోని టేకులతండాలో ధర్తీ ఆబా భగవాన్ బిర్సా ముండా 150వ జయంతి వేడుకల్లో భాగంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో నిర్వహించిన గిరిజన గౌరవ దినోత్సవ సమారోహం కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఆదివాసీ, గిరిజన ప్రాంతాల్లో వారసత్వ కళలను కాపాడుతూ.. భవిష్యత్‌లో కొనసాగేలా చూడాలన్నారు. గ్రామంలో మౌలిక సదుపాయాల కల్పనకు రాజకీయాలకు అతీతంగా గ్రామస్తులంతా ఉమ్మడిగా గ్రామ అభివృద్ధికి ప్రణాళిక సిద్ధం చేసి అధికారులకు ఇవ్వాలన్నారు. ముందుగా బిర్సా ముండా చిత్రపటానికి ఎమ్మెల్యే, అధికారులు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో డీపీఓ ఆశాలత, ఐటీడీఏ డిప్యూటీ డైరెక్టర్ విజయలక్ష్మి, ఏపీడీఓ జహీరుద్దీన్, తహసీల్దార్ సుధాకర్, ఎంపీడీఓ రవీందర్, జీపీ ప్రత్యేకాధికారి శంకర్, డీసీసీబీ డైరెక్టర్ మేకల మల్లిబాబు, వైద్యాధికారి చందన, ఏపీఓ శ్రీరాణి, ఏఓ తారాదేవి, ఏఈ శ్రీనివాసులు, ఎస్సై సాయికుమార్‌లతో పాటు రాంబాబు, లక్ష్మయ్య, సురేంద్రబాబు, నాగేంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

● ఖమ్మంమామిళ్లగూడెం: భగవాన్ శ్రీ బిర్సాముండా జయంతి సందర్భంగా బీజేపీ గిరిజన మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి దొడ్డా అరుణ ఆధ్వర్యాన శుక్రవారం ఖమ్మంలో ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం అసెంబ్లీ కన్వీనర్ అల్లిక అంజయ్య, బీజేపీ గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షుడు కాట్రావత్ మోహన్‌నాయక్, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షురాలు మంద సరస్వతి, ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు కంపసాటి అంజయ్య, మహిళా మోర్చా జిల్లా కార్యదర్శి నీలిమ, దొడ్డా భవాని, పల్లపు వెంకన్న, మందడపు ప్రభాకర్‌రెడ్డి, రమేష్, శ్రీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

సంఘం అభివృద్ధికి కృషి చేయాలి

ఖమ్మం మామిళ్లగూడెం: సంఘం అభివృద్ధికి కృషి చేయాలని అభ్యుదయ పద్మశాలి సంక్షేమ సంఘం రాష్ట్ర గౌరవ సలహాదారుడు డాక్టర్ వెలిగేటి చంద్రమోహన్ అన్నారు. శుక్రవారం ఖమ్మం రిక్కాబజార్ సంఘ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సంఘ రాష్ట్ర కార్యవర్గంలో ఖమ్మంకు పెద్దపీట వేశారని అన్నారు. తనతో పాటు గుంటి నగేష్, రాష్ట్ర ఉపాధ్యక్షులుగా గుడిమళ్ల సూర్యప్రకాశ్‌రావు, వెనగంటి గోవర్ధన్‌రావు, మహిళా అధ్యక్షురాలిగా కొండా పద్మ, కార్యదర్శులుగా ఉదారి మాధవి, కొండా శ్రీనివాస్‌లను నియమిస్తూ రాష్ట్ర పద్మశాలి సంఘం ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. జిల్లా అధ్యక్షుడు జెల్లా వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఉదారిపద్మ, జింజిరాల విజయశాంతి, గోవర్ధన్‌రావు, నాగేశ్వరరావు, అనాసి రాధాకృష్ణ, మాధవి, శ్రీనివాస్, రామారావు, నాగరాజు, కిరణ్‌కుమార్, మధుబాబు, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు బ్యాగులు, మెటీరియల్లు పంపిణీ



విద్యార్థులకు మెటీరియల్ అందిస్తున్న అప్పారావు

ఖమ్మంరూరల్: మండలంలోని మంగళగూడెం ఉన్నత పాఠశాలలోని 66 మంది విద్యార్థులకు హైదరాబాద్‌కు చెందిన స్టాండర్డ్ గ్రూప్ ఆఫ్ కన్జ్యూమర్‌కు చెందిన కందుల అప్పారావు బ్యాగులను అందించారు. గురువారం అప్పారావు కుమారులు నాగేశ్వరరావు, రామకృష్ణ సహకారంతో బ్యాగ్స్, నోట్ బుక్స్, డ్రాయింగ్ బుక్స్, స్కేల్స్, పెన్నులు, పెన్సిళ్లను విద్యార్థులకు అందించారు. ఈ సందర్భంగా ఎంఈఓ శ్రీనివాస్ మాట్లాడుతూ.. విద్యార్థులకు వితరణ చేయడం అభినందనీయమని, మున్ముందు ఇలాంటి సేవా కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో జె.భవానీ, శంకరాచారి, హరి, ప్రభాకర్‌రావు, సునీత, నర్సింహారావు, రామయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రజల పక్షాన పోరాడేది కమ్యూనిస్టులే..



రఘునాథపాలెం: పోస్టర్లు ఆవిష్కరిస్తున్న ప్రసాద్

ఖమ్మంరూరల్/రఘునాథపాలెం: అనునిత్యం ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ప్రజల పక్షాన నిలబడి పోరాడేది కమ్యూనిస్టులేనని సీపీఐ జాతీయ సమితి సభ్యుడు బాగం హేమంతరావు, సీపీఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్‌లు పేర్కొన్నారు. వందేళ్ల పోరాట చరిత్ర కలిగిన సీపీఐ శత జయంతి ఉత్సవాలను గ్రామ గ్రామాన ఘనంగా నిర్వహించాలని వారు పిలుపునిచ్చారు. శుక్రవారం ఖమ్మంరూరల్ మండలంలోని ఎంవెంకటాయపాలెంలో జరిగిన సభ్యత్వ పునరుద్ధరణలో హేమంతరావు, రఘునాథపాలెం మండలం ఈర్లపుడి గ్రామ శాఖ ఆధ్వర్యాన జరిగిన సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ప్రసాద్‌లు మాట్లాడారు.ఈ సందర్భంగా ఉత్సవాలకు సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఉద్యోగ, ఉపాధి కల్పనలో మోదీ ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. ఎన్నికల సమయాన ప్రజలకిచ్చిన హామీలను తక్షణమే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమాల్లో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు తోట రామాంజనేయులు, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ఇటికాల రామకృష్ణ, జిల్లా సహాయ కార్యదర్శి శివనాయక్, గ్రామశాఖ కార్యదర్శి వెంకయ్య, నాయకులు పి.సుధాకర్, పి.చంద్రరావు, పున్నయ్య, రామయ్య, సత్యనారాయణ, నాగేశ్వరరావు, వస్రమ్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

సాటివారిపై ప్రేమ, గౌరవంతో ప్రశాంత జీవనం



కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న శ్రీవిద్య - నాగరాజు

ఖమ్మం మయూరిసెంటర్: ప్రతిఒక్కరూ సాటివారిపై ప్రేమ, గౌరవం కనబరిస్తే ప్రశాంత జీవనం సాధ్యమవుతుందని 53వ డివిజన్ కార్పొరేటర్ పగడాల శ్రీవిద్య, బీఆర్ఎస్ నగర అధ్యక్షుడు పగడాల నాగరాజు తెలిపారు. కార్తీక పౌర్ణమి సందర్భంగా డివిజన్‌లోని ఫ్రీడమ్ పార్క్‌లో శ్రీ శ్రీ గురు విశ్వస్ఫూర్తి కుటుంబం ఆధ్వర్యాన నిర్వహించిన దీపోత్సవాన్ని వారు ప్రారంభించి మాట్లాడారు. శ్రీశ్రీ గురు విశ్వమూర్తి బోధనలు పాటించడం ద్వారా అందరి జీవితాల్లో వెలుగులు నిండుతాయని తెలిపారు. అనంతరం పెద్దసంఖ్యలో హాజరైన భక్తులు కార్తీక దీపాలు వెలిగించారు.

అంతటా తొలగించి.. అక్కడ మరచి



కేఎంసీ కార్యాలయం ఎదుట ఉన్న కోనోకార్పస్ మొక్కలు

ఖమ్మంమయూరిసెంటర్: పర్యావరణానికి హానికరమైన మొక్కలని ప్రజలు నుంచి వచ్చిన వినతులతో నాటి ప్రభుత్వ హయాంలో నాటిన కోనోకార్పస్ మొక్కలను కేఎంసీ అధికారులు నగరంలోని అన్ని ప్రాంతాల్లో తొలగించారు. డివైడర్లు, ప్రధాన రహదారులు, ప్రభుత్వ సంస్థల కార్యాలయాల ఆవరణలు, వాకింగ్‌ట్రాక్‌ల వెంట నాటిన ఈ మొక్కల స్థానంలో పూలు, పర్యావరణ హితమైన మొక్కలను నాటాలని కేఎంసీ అధికారులు నిర్ణయించారు. దీంతో నగరమంతా నాటిన మొక్కలను డీఆర్ఎఫ్ సిబ్బందితో తొలగించారు. కానీ కేఎంసీ కార్యాలయం ముందు రోడ్డు వెంట నాటిన మొక్కలను మాత్రం తొలగించలేదు. దీంతో కార్యాలయానికి వచ్చిన వారు అంతటా తొలగించి వారు కేఎంసీ ఎదుట ఎందుకు ఉంచారో అంటూ ఛలోక్తులు విసురుతున్నారు.